
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 322 | ఆదివారం 5 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రం



- శ్రీశైలం ఆలయ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్
- ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దిశానిర్దేశం
- తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ
- శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి పలు సూచనలు
- శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు



**అమరావతి**

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధి పై దేవదాయ, అటవీశాఖలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీ క్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు. ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా, - మిగతా3లో

## 7న నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

భద్రత విషయంలో రాజీ వద్దు ఎస్పీ



## ఇదేం తీరు.. గాడిదలు కాస్తున్నారా?

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పాలనలో మీ నిర్లక్ష్యం, మీ అలసత్వం కారణంగా ఇవాళ పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు
- రాష్ట్ర ప్రభుత్వానికి, మీ పరిపాలనకు ఇది సిగ్గుచేటు వ్యవహారం కాదా?
- 611 మంది చదువుతున్న స్కూల్‌లో ఇంత జరుగుతున్నా అసలు పట్టించుకోరా?
- ఒక ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా?”

**తాడేపల్లి**

మన్యం జిల్లాలో పచ్చకామెర్లతో విద్యార్థినుల మృతిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. - మిగతా3లో

## ఏపీలో భారీ వర్షాలు.. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్



- కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు
- కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశముందని ఆరెంజ్ అలర్ట్ జారీ
- రానున్న మూడు గంటల్లో పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ

## ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ముప్పు

- అత్యవసర పవర్ యూనిట్ ‘ర్యామ్ ఎయిర్ టర్బైన్’ (ఆర్‌ఏటీ) ఊహించని రీతిలో తెరుచుకుంది
- పైలట్లు అప్రమత్తమై ఎంతో చాకచక్యంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు
- ల్యాండింగ్‌కు ఉపక్రమిస్తున్న తరుణంలో విమానంలో సాంకేతిక సమస్య



## తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధితిరుపతి : అక్టోబర్ 5**



ప్రఖ్యాతగాంచిన తిరుపతి పట్టణంలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భక్త కనకదాస విగ్రహాన్ని కర్ణాటక ప్రభుత్వం పథకాల అమలు చైర్మన్ మాజీ మంత్రివర్యులు రేవణ్ణ, సద్గురు నిరంజన మహానంద స్వామీజీ గారు కర్ణాటక ఎమ్మెల్యే బసవరాజు శివన్నవార్,ఎంపీలు బీకే పార్థసారథి, బస్తిపాటి నాగరాజుతో కలిసి మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నీతి నిజాయితీకి కురుబలు నిలువెత్తు నిదర్శనమన్నారు. కురుబల అభివృద్ధికి టీడీపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిచ్చారన్నారు. - మిగతా2లో

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



- ఇది అతిపెద్ద ముప్పు అని.. ఇది వారి ప్రతిభను నాశనం చేస్తోంది
- డ్రగ్స్‌తో యువత ఉజ్వల భవిష్యత్‌ని నాశనం అవుతోంది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి
- ప్రతి యువకుడు తానూ మాత్రమే కాకుండా, తన చుట్టూ ఉన్న వారిని కూడా ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలి

# పల్లె నుంచి పట్నం బాట

ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లను సైతం అధికారులు ఇప్పటికే చేశారు. ప్రత్యేకంగా కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్?నగర్ వంటి జిల్లాల నుంచి హైదరాబాద్?కు పెద్ద ఎత్తున ప్రయాణికులు వస్తున్నారు. జుబ్లీ బస్టేండ్?తో పాటు ఎంజీబీఎస్ వద్ద ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. మరో వైపు రద్దీకి తగ్గట్లు ఆర్టీసీ తన నిర్ణయాలను తీసుకుంటోంది. ఇప్పుడు సెలవులు పూర్తైన తర్వాత తిరుగు ప్రయాణానికి ప్రయాణికులు సొంతూళ్ల నుంచి ఇప్పటికే బయలుదేరుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్సు సేవలను నిర్వహిస్తోంది.



హైవేపై బస్సుల మధ్య ఇరుక్కుని నుజ్జయిన కారు : నల్గొండ జిల్లా చిట్యాల వద్ద విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్?లోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గుర్రె జోష్ కుమార్, పైల మురళితో పాటు హైదరాబాద్ కొండాపూర్కు చెందిన చల్లా శ్రీహర్ష సాఫ్ట్వేర్ జాబ్?లు చేస్తున్నారు. ఈ ముగ్గురూ ఆదివారం తెల్లవారుజామున కారులో నందిగామ నుంచి హైదరాబాద్ నగరానికి బయలుదేరారు. చిట్యాలకి చేరుకున్న టైంలో కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అకస్మాత్తుగా ఆగింది. దాని వెనుకే వెళ్తున్న కారు కూడా ఆగింది. అదే టైంలో వెనుక నుంచి వచ్చిన మరో ప్రైవేట్? బస్సు కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 2 బస్సుల మధ్య కారు ఇరుక్కుని నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న చల్లా శ్రీహర్ష తలకు బలమైన గాయం అయింది. జోష్ కుమార్కి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వైద్యం కోసం నార్కెట్పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీహర్షను హైదరాబాద్కు తీసుకెళ్లారు. మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్

**విజయవాడ :** కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్ఛార్జి మంత్రులకు–శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు



దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

# మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

**అనంతపురం :** మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్లు ప్రభుత్వ రాయితీతో మొక్క జొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది.విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది.



ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

## 7న నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు

**(అంకుశం ప్రతినిధి, తిరుపతి, అక్టోబర్ 5):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 7 న చంద్రగిరి మండలం నారావారిపల్లె లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం పోలీస్ గెస్ట్ హౌస్ నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై ఏఎస్ఎల్ లో( ముందస్తు భద్రత లైజన్) జిల్లా జాయింట్ కలెక్టర్ , జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రగిరి మండలం నారావారిపల్లెలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి మంగళవారం రానున్నారని, ముందుగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన నారావారిపల్లెకు వెళ్లనున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం అగ్రికల్చర్ యూనివర్సిటీ హెలిప్యాడ్, నారావారి పల్లెలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ , ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సెక్యూరిటీ అధికారులు, అదనపు ఎస్పి లు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణరావు, వెంకట రాముడు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డి.పి.ఓ సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. రాజా నాయక్ , డీఎస్ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ, అగ్నిమాపక సిబ్బంది, జిల్లా అధికారులు, చంద్రగిరి, తిరుపతి తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

కురుబ సామాజిక వర్గానికి చెందిన సంజీవరెడ్డి గారి రామచంద్రారెడ్డికి ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశమిచ్చారన్నారు. టీడీపీ ప్రభుత్వాల ప్రోత్సాహంతో రామచంద్రారెడ్డి 14 శాఖలకు మంత్రిగా పనిచేశారన్నారు. తర్వాత ఎంపీ బీకే పార్థసారథికి కూడా టీడీపీ రాజకీయ అండ అందించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కురుబలకు చెందిన ఇద్దరు ఎంపీలుగా, తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కురుబలకు అండగా నిలిచిందన్నారు. విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఇదే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి సవిత వెల్లడించారు. కురుబల ఆర్థికాభివృద్ధికి గొర్రెలు, మేకల ఫాం యూనిట్లు అందజేయనున్నట్లు తెలిపారు. గొర్రెలు, మేకలకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ఇక్కడ అన్ని మతాలు ఒక్కటే

అన్ని మతాల పర్వదినాలు ప్రాధాన్యతగా భావించి కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారి సంకల్పంతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఈరోజు ఘనంగా గ్యార్మీ వేడుకలు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 5** మత సామరస్యానికి ప్రతీకగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిలుస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో గలఈరోజు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని మహబూబ్ సుబహాని దర్గాలో ఘనంగా గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి జగదీష్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఇక్కడ ఉన్నాయని...



ఆయా పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ అన్ని మతాల వారు ఒక్కటేననే భావనతో ఉంటున్నారన్నారు. అందరూ కలిసి మెలసి నిమగ్నం కావడం, భోజనం చేయడం శుభ పరిణామమన్నారు. పోలీసు కుటుంబాలే కాకుండా నగర ప్రజలకు ఎస్పీ గారు సహృదయంతో మంచి భోజనాలు ఏర్పాటు చేయడం ముదావహం. ఈకార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వెంకటేశులు, రవిబాబు, శ్రీనివాస్, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్ , గాండ్ల హరినాథ్, సరోజ, దర్గా కమిటీ సభ్యులు మసూద్ వలీ, షేక్షావలి, నాగరాజు, ఖాదర్ వలీ, లింగమయ్య, బాబా ఫకృద్దీన్, దౌలా, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.



# అనంతలో 6న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 05 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈ నెల ఆరో తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలోతెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.లిఈనెల 06వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : ఈనెల 06వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలనుఅందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అనంతపురం శిశుగృహ పసికందు మృతి బాధాకరం : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

- : ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసాం.. త్రీమెన్ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయి.. : జిల్లా కలెక్టర్

**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 05 :** అనంతపురం జిల్లా లో పసి కందు మరణం పై జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సీరియస్ అయ్యారుఅనంతపురం శిశుగృహ పసికందు మృతి బాధాకరమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. కమిటీలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్ఓడి సభ్యులుగా త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే త్రీమెన్ కమిటీ విచారణ చేసి సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించామన్నారు. త్రీమెన్ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం జరుగుతోంది.



## భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈనెల 6న జిల్లాకు రాక

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా


**అంకుశం ప్రతినిధినెల్లూరు, అక్టోబర్ 05:** భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 06వ తేదీ నుండి 09వ తేదీ వరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 06వ తేదీ (సోమవారం) మధ్యాహ్నం 12.40 గంటలకు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (RGIA) నుండి ఎయిర్ ఇండియా విమానము ద్వారా బయలుదేరి, మధ్యాహ్నం 1.55 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం, మధ్యాహ్నం 2.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, సాయంత్రం 4.00 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్, నెల్లూరుకు చేరుకుంటారు. వెంకయ్య నాయుడు అక్టోబర్ 06, 07, 08 తేదీలలో స్వర్ణ భారత్ ట్రస్ట్, వెంకటాచలంలోనే బస చేయనున్నారు. అక్టోబర్ 08వ తేదీ సాయంత్రం 7.00 గంటలకు నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో శ్రీ అల్లూరి ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొననున్నారు.అక్టోబర్ 09వ తేదీ (గురువారం) ఉదయం 11.30 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, మధ్యాహ్నం 1.00 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, మధ్యాహ్నం 2.35 గంటలకు ఎయిర్ ఇండియా విమానము ద్వారా హైదరాబాద్ కు బయలుదేరివెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పట్టాభిరామస్వామివారి ఆలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 5: అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.మొదటిరోజు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, అర్చన నిర్వహించారు. ఉదయం 7 గంటలకు యాగశాల పూజ చతుష్టార్చన, హెూమం, పవిత్రప్రతిష్ఠ నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటల నుండి యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్టోబరు 6న ఉదయం పవిత్రసమర్పణ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, అక్టోబరు 7న ఉదయం యాగశాల పూజ, మహాపూర్ణాహుతి, స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి తిరువీధి ఉత్సవం, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.300/- చెల్లించి పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, నాగరాజు ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ బట్టర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొత్త పేటలో ఘనంగా జరిగిన ల47వ ఉరుసు మహెూత్సవ వేడుకలు..

- దర్గా అధ్యక్షులు నాసిర్ అహ్మద్.



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 5:** పట్టణంలోని కొత్తపేటలో రైల్వేస్టేషన్ ఎదురుగా గల ఆ స్థానా ఏ హజరత్ మహబూబ్ సుబహాని రహం వారి 47వ ఉరుసు మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాసిర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు గంధమును ఎక్కించడం జరిగిందని, రెండవ రోజు ఉరుసు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని, ముగింపు రోజున జిహారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ఉరుసు కార్యక్రమాన్ని అందరి సహాయ సహకారాలతో నిర్వహించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉరుసు కార్యక్రమానికి ఎంతో మంది దాతలు విరాళం ఇచ్చి విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్న పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, హిందూ, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం - ఎంపీ కేశినేని శివనాథ్

- సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరులో క్లీన్ సీప్ చేస్తాం- ఎంపీ కేశినేని శివనాథ్.
- టిడిపి కార్యకర్తల కృషి వల్లే ఘనవిజయం సాధించాం -ఎంపీ.







**అంకుశం ప్రతినిధి అక్టోబర్ 05:** విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎంపీ కేసీనేని శివనాథ్ పర్యటించారు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారుతిరువూరు పట్టణం మరియు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. టీడీపీ శ్రేణులు లక్ష్మీపురం నుంచి తిరువూరు వరకు ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో తిరువూరు పట్టణం పసుపుమయమైంది.


పర్యటనలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ తిరువూరు బైపాస్ రోడ్డులోని అయ్యప్పస్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణం అంతటా టీడీపీ శ్రేణులు ఎంపీపై పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా పట్టణం అంతా పసుపు జెండాలతో, కార్యకర్తల నినాదాలతో మార్మోగి పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎంపీ పర్యటనతో తిరువూరు పట్టణంలో మొత్తం సందడి వాతావరణం నెలకుంది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, ఎవరైనా కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించనని స్పష్టం చేశారు. టిడిపి కార్యకర్తలకు దోచుకోవడం, దాచుకోవడం రాదని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తారని తెలిపారు.కార్యకర్తల కృషి ఫలితంగానే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్నారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలు పడిన కష్టాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఎన్నికల హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన "సూపర్ సిక్స్" పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. హామీలకే పరిమితం కాకుండా, ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తోందని వివరించారు.విజయవాడ ఉత్సవ్ అమ్మవారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా జరిగినట్లు ఎంపీ గుర్తుచేశారు. 11 రోజులపాటు జరిగిన దసరా ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోదభరిత కార్యక్రమాలను ఆస్వాదించారని చెప్పారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంలో విజయవాడ నుంచి వచ్చిన ఒక ఆకురౌడీని టిడిపి కార్యకర్తలు టోల్ గేట్ వద్ద అడ్డుకొని వెనక్కి తరిమేశారని, అతను పోలీసులను బతిమాలుకొని క్షేమంగా విజయవాడకు వెళ్ళాడని ఎంపీ చెప్పారు. మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిన, కనీసం కార్పొరేటర్‌గా కూడా గెలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు.

తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే తిరువూరులోనే కూర్చుని క్లీన్ సీప్ చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సఖవాసి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు కొత్తపల్లి ఆశిష్ లాల్, , తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్ధిలో జైనుల పాత్ర కీలకం

- ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి.
- జైన్ టెంపుల్ వీధిలో అన్నదానం ప్రారంభించిన ఎంపీ





**అంకుశం ప్రతినిధి విజయవాడ, అక్టోబర్ 05:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వన్ టౌన్ ప్రాంతం (తమినవారి వీధి) జైన్ టెంపుల్ వీధిలో ఆదివారం ఘనంగా శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తి పూజక్ సంఘం ఆధ్వర్యంలో మెగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. 25 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ రవివార్ వారాంత అన్నదాన మహెూత్సవానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు సంఘం నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ స్వయంగా అన్నదానం ప్రారంభించి, భక్తులకు ఆహారం వడ్డించారు. ఈ సందర్భంగా ఎంపీ.. జైన సమాజ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు. ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీ సంభవనాథ్ జినాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. జైనుల సాంప్రదాయ పద్ధతిలో ఎంపీకి సంఘం సభ్యులు ఘన సన్మానం చేశారు. విగ్రహ ఆరాధకుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపీని ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధి, వాణిజ్య రంగం, సామాజిక సేవల్లో జైనుల పాత్ర అపూర్వం. సమాజ సేవా కార్యక్రమాల్లో జైన సమాజం చూపిస్తున్న తపన ప్రశంసనీయమైనది. ఈ మెగా అన్నదానం కార్యక్రమం 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఒక విశేషం. ఇది కేవలం జైన సమాజానికే కాకుండా విజయవాడ మొత్తం నగరానికి గర్వకారణం" అని తెలిపారు. ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే జైన సమాజం ధార్మిక, దాతృత్వ కార్యక్రమాలకు తాను అండగా ఉంటానని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. గన్నవరం విమానాశ్రయం నుంచి అహ్మదాబాద్ కు ప్రత్యేక విమాన సర్వీసును త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు జయంతి లాల్, అశోక్ కుమార్, కార్యదర్శి పన్నాలాల్, సహాయ కార్యదర్శి భోగిలాల్, కోశాధికారి దుంగర్ మన్, సభ్యులు చందు, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, 38వ డివిజన్ అధ్యక్షుడు అమరమురళీ, బుద్ధ (శివాలయం) ఆలయం చైర్మన్ పిల్లా సుదర్శన్, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, కనకదుర్గ అమ్మవారి ఆలయ డైరెక్టర్ సుఖాసి కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. స్థానిక జైనులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మెగా అన్నదానం విజయవంతం చేశారు.

# డిసెంబర్ లోపు అక్రిడిటేషన్స్ మంజూరు చేయాలి..

- ఏపిఎంఎఫ్ ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి
- జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేసే వరకు పోరాటం చేస్తాం .............
- రాష్ట్ర సభలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి

**అంకుశం ప్రతినిధి విజయవాడ, అక్టోబర్ 5:** అక్టోబర్ 5: రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డిసెంబర్ నెలలోపు నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబు రెడ్డి కోరారు. ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆదివారం నాడు విజయవాడ పటమటలోని ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఫెడరేషన్ సమన్వయకర్త బి. సతీష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఉండేవని, వైసీపీ హయాంలో అక్రిడిటేషన్లను 9 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పని చేసే జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయినా వైసీపీ హయాంలో ఇచ్చిన అక్రిడిటేషన్లనే రెన్యూవల్ చేస్తున్నారే తప్ప కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఏపిఎంఎఫ్ ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టామని, 2026 జనవరి నెలాఖరు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసి ఏపిఎంఎఫ్ సభ్యులందరికి గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తామని ప్రకటించారు. జిల్లాల వారీగా ఏపీఎంఎఫ్ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఏపిఎంఎఫ్ కు అనుబంధంగా చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం పని చేస్తుందని, త్వరలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పని చేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని, జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు అవసరం అని, అయితే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని యూనియన్ల సభ్యులకు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి ఏపిఎంఎఫ్ తరపున ఫిర్యాదు చేయనున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత మన రాష్ట్రంలోని జర్నలిస్టుల కోసం ఆవిర్భవించిన ఏపిఎంఎఫ్ ను బలోపేతం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. పలు రాష్ట్రాల్లో బలమైన జర్నలిస్టు యూనియన్లు ఏపిఎంఎఫ్ తో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, త్వరలో ఆయా రాష్ట్రాల యూనియన్లతో చర్చించి జాతీయ స్థాయి యూనియన్ ఒకటి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చొల్లంగి అప్పాజీ (బి.ఆర్.కె న్యూస్ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్), రాష్ట్ర కార్యదర్శులుగా సత్య (టీవీ 9 ఉమ్మడి





తూర్పుగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), డోలా అప్పన్న (శ్రీకాకుళం), సురేందర్ రెడ్డి(తిరుపతి), సోమశేఖర్ (చిత్తూరు), డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా కాకర సుధీర్ (ఏబిపి దేశం ఉమ్మడి తూర్పుగోదావరి), విశాఖపట్నం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పి. శంకరరావులను నియమిస్తున్నట్లు ఏపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ (విశాఖపట్నం), మల్లికార్జున్ (నెల్లూరు), బాలాజీ యాదవ్ (చిత్తూరు), ఉదయ్ భాస్కర్(ఏలూరు), కాకర సుధీర్ (అంబేద్కర్ కోనసీమ), రాష్ట్ర కార్యదర్శి డోలా అప్పన్న, బాపట్ల ప్రతినిధి వైఎస్ రావు తదితరులు ప్రసంగించారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా ఉండండి

**- అనంతలో పలు పోలీస్ స్టేషన్లను**
**- వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్**
**- పోలీసుస్టేషన్లు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలన...సమీక్ష**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 5:** అనంతపురం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలని తప్పు చేస్తే ఎవరిని వదలకండి అని పోలీస్ స్టేషన్లో కేసులను వెంటనే పరిష్కరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు సూచించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి పెట్టాలని గ్రామాల్లో అక్రమత్యం లేకుండా చూడాలని మహిళలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉండాలని పెండింగ్లో ఉన్న కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జగదీష్ అన్నారు అనంతపురం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా అనంతపురం జిల్లా నార్పల పోలీసు స్టేషన్ ను ఈరోజు జిల్లా ఎస్పీ పి.జగదీష్ వార్షిక తనిఖీ చేశారు.





పోలీసు స్టేషన్ , పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీవెంకటేశులు, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్, సి.ఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ లు ఉన్నారు.

# కాపు బలిజ వర్గాలకు బీసీ రిజర్వేషన్ ఇవ్వాలి.. చందు జనార్ధన్

**- కాపు కార్పొరేషన్ కి నిధులు, కాపు భవనా లు పూర్తిచేయండి.. చందు జనార్ధన్**

**అంకుశం ప్రతినిధి ప్రకాశం అక్టోబర్ 5:** రాష్ట్రంలో కాపు బలిజ వర్గాలకు బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని కాపు కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కాపు భవనాలను అన్ని జిల్లాలలో బలిజల కోసం నిర్మించాలని ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజ బలిజ జీవో 5 పై స్టేటస్కో ఇవ్వడంతో కాపు జేఏసీ ఆధ్వర్యంలో చందూ జనార్ధన్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు ప్రకాశం జిల్లాలో చందు జనార్ధన్ పర్యటించారు. దొమ్మరులను గిరి బలిజ గా మారుస్తూ ఇచ్చిన జీ ఓ 5 పై స్టేటస్ కో ఇస్తూ జీ ఓ 7 ను ఇవ్వడాన్ని స్వాగతించిన రాష్ట్ర కాపు జేఏసీ.కాపు, బలిజ వర్గాల సమస్య ల పరిష్కారం కోరుతూ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలు లో జిల్లా కాపు సంఘ కార్యాలయ లో జరిగిన సమావేశం లో చందు జనార్ధన్ పాల్గొన్నారు. ఆదివారం ఇంగోలు లో జిల్లా కాపు సంఘ సంఘ సమావేశం అనంతరం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్, శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జేఏసీ కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ, ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్ మీడియా తో మాట్లాడారు. దొమ్మరులను గిరిబాలిజ లు గా మారుస్తూ జీ ఓ నెంబర్ 5 ను స్టేటస్ కో ఇస్తూ జీ ఓ 7 ను తెవడం పట్ల ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యంంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి వర్యులు దేశం అధినేత నారా లోకేష్ గారికి, బీసీ వెల్ఫేరే శాఖా మాత్యులు సవితకి, ఆ శాఖ





కార్యదర్శి ఎస్ సత్యనారాయణ కి, రాజ్య సభ సభ్యులు సా న సతీష్ కి చందు జనార్ధన్ ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాల కాలం నుండి కాపు తెలగ బలిజ ఒంటరి కులాల కు బీసీ రిజర్వేషన్ అంశం పెండింగ్ లో ఉందని, 5 శాతం ఈ డబల్యూ ఎస్ రిజర్వేషన్ 5 శాతం గౌరవ కోర్ట్ పరిధి లో ఉందని రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ అంశం లో ప్రకటన చేసి పరిష్కారం చూపాలని చందు జనార్ధన్ కోరారు. పెండింగ్ లో ఉన్న బలిజ కాపు వర్గాల సమస్యలు అనేకం ఉండగా ప్రభ్యత్వ పెద్దలు కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. కాపు కార్పొరేషన్ కు నిధులు, కాపు భవనాలను పూర్తి చేయడం, కాపు బలిజ వర్గాల ఉద్యోగులకు ప్రాధాన్యత గల పోస్టుంగ్ లు ఇవ్వాలని, జనాభా దమాషా ప్రకారం మా వర్గాలకు రాజకీయ, నామినేటెడ్, పదవుల్లో అవకాశం కల్పించాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేసారు.కాపు బలిజ వర్గాల సమస్యలు పరిష్కారం నోచుకోక పోతే జిల్లాల పర్యటన అనంతరం రాష్ట్ర వ్యాప్త సమావేశాలు కొనసాగుతాయని పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్ధన్ తెలిపారు.



సమావేశం ప్రారంభనికి ముందు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాల లతో సత్కరించి చందు జనార్ధన్, సోమ రౌతు రామకృష్ణ, కొక్కిరాల సంజీవ్ కుమార్, జిల్లా నేతలంతా నివాళులు అర్పించారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని మాట్లాడారు.

నారపు శెట్టి రామ్మోహన్, పొత్తూరి రాజ్య సులోచన, నల్లంశెట్టి హనుమంతరావు, సూరినేని పోలేరయ్య, తోట నారాయణ, తోట రామారావు, చింతపల్లి నారాయణ, మేకల నారాయణ, వాసన అంకబాబు, కే శ్రీనివాసరావు, రావేళ్ల రాఘవ, బుదే రాం రాజకుమార్, మంగిశెట్టి శ్రీనివాసరావు, మణి, ఇందుర్తి నారాయణ, నరహరి సంబయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, తెలప్రోలు శ్రీకాంత్ కుమార్ పాల్గొన్నారు.

## పుట్టపర్తిలోఈ నెల 6న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.**
**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, అక్టోబరు 5:-** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోలిఈ నెల 6న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా »»meekosam.ap.gov.in"లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అనంతలో అండర్-17 బాల,బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అంకుశం క్రీడా ప్రతినిధి అనంతపురం అక్టోబర్ 5:** విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు చాలా అవసరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని నాయక్ నగర్ లోని స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో అండర్-17 బాల,బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అకాడమీ, శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాప్ గతం కన్నా ఇప్పుడు బాగా పని చేస్తోందన్నారు. బ్యాడ్మింటన్ క్రీడలో బాగా రాణించి.. అనంతపురంకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బండ్లపల్లి ప్రతాపరెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 5:** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు బండ్లపల్లి ప్రతాపరెడ్డికి రాష్ట్రస్థాయిలో పదవి దక్కింది. వైయస్సార్ సిపికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది ఈ సందర్భంగా బండ్లపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయిలో పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి శైలజనాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని సింగనమల నియోజకవర్గంలో వైయస్సార్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బండ్లపల్లి ప్రతాపరెడ్డి అన్నారుమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మాజీ మంత్రి శైలజనాథ్ కి అలాగే



అనంత వెంకట్రాం రెడ్డి గారికి కృతజ్ఞతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి నియమించినందుకు సింగనమల్ల వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున వర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఈనెల 6న జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లాలో పర్యటన

**ఏలూరు. అక్టోబర్, 5 :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఈనెల 6వ తేదీ ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఏలూరు సర్. సి.ఆర్.రెడ్డి డిగ్రీ కాలేజ్ ఆడిటోరియం లో జరిగే 'స్వచ్చాంధ్ర అవార్డుల' పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొంటారు.



## పందిళ్ళ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి అక్టోబర్ 5 అంకుశం న్యూస్:** కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు అత్యంత సన్నిహితులు బొడ్డు వెంకటేశ్వరరావు మేనల్లుడు, పందిళ్ళ తిరుపతయ్య శ్రీమతి వెంకట సుబ్బమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి వెంకుసా, ఇస్కపల్లి గ్రామస్తులు పెన్నా సుబ్బారావు, శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి నవ్య ల వివాహ వేడుకలు గండిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం 4 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు సుధాకర్, బొడ్డు పెద్దదానమయ్య, బొడ్డు చిన్నదానమయ్య, బొడ్డు రవి, చెనికల మాధవరావు, బొడ్డు రవి (బెంగళూరు) నాగం నాగరాజు, బొడ్డు తిరుపతిరావు, పసల రమణయ్య, మంచాల బాలు, అంజి బాబు, నుచ్చు పొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా,పందిళ్ళ వారి కుటుంబ సభ్యులు, పెన్నా వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సమాజాభివృద్ధిలో గురువులే కీలకం : డిఈవో ప్రసాద్ బాబు




**అంకుశం న్యూస్ అనంతపురము, అక్టోబర్ 5 :** విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు అన్నారు. ప్రపంచంలో అన్ని వృత్తుల కన్నా గౌరవనీయమైన స్థానం గురువులదేనని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం అనంతపురం నగరంలోని ఉపాధ్యాయ భవన్లో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్న వారిని, ఇటీవల ఉద్యోగవిరమణ పొందిన టీచర్లను ఆత్మీయంగా సత్కరించారు. పిఎస్ హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ కవి గోసల నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా డీఈవో ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు నాగభూషణం, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, ప్రముఖ ఆర్థికవేత్త గొర్తి వెంకటస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఉపాధ్యాయులను గౌరవించడం కోసమే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించామన్నారు. .

## మంత్రి సత్య కుమార్ తో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ బేటి?

**- జిల్లా శాంతి, అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరం - మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అంకుశం న్యూస్ ధర్మవరం, అక్టోబర్ 05:-** సత్యసాయి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీశ్ కుమార్ ఆదివారం ధర్మవరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లాలో ప్రజా సేవా కార్యక్రమాలు, భద్రతా వ్యవస్థ బలోపేతం, ప్రజలతో పోలీసు శాఖ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామరస్య వాతావరణం నెలకొల్పే దిశగా అధికారులు కృషి చేయాలని మంత్రి గారు సూచించారు. సత్యసాయి జిల్లా అభివృద్ధి, ప్రజా భద్రతా వ్యవస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. కొత్తగా నియమితులైన తమరు ప్రజలతో స్నేహపూర్వక ధోరణిలో వ్యవహరించి, న్యాయపరమైన, బాధ్యతాయుతమైన విధానాలతో జిల్లా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తారని నమ్ముతున్నాను అని పేర్కొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని మంత్రి గుర్తుచేశారు. అదే సమయంలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంలో పోలీసు శాఖ సానుకూల పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.